నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,15 ఫిబ్రవరి 2025 8 పేజీలు


## ఎమ్మెల్సీ ఎన్నికలకు 'నరసాపురం' జనసేన ఇంచార్జ్‌గా చెనమల్ల చంద్రశేఖర్



**ఉండి,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జనసేన నర్సాపురం పార్లమెంట్ ఇన్చార్జిగా భీమవరం పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్‌ను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నియమించి నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 7 నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యుల ద్వారా ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం నరసాపురం పార్లమెంట్ ఇన్చార్జిగా నన్ను నియమించి నందుకు సహకరించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామా ఆంజనేయులు,రాష్ట్ర కార్యదర్శి శాసన మండల - తరువాయి 2లో..

### పకడ్బందీగా ఎమ్మెల్సీ

# ఎన్నికల ఏర్పాట్లు

**- ఎన్నికల నిర్వహణలో నిస్పక్షపాతంగా వ్యవహరించాలి - ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈ నెల 27న జరిగే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశమందిరంలో రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావుతో కలిసి సమీక్షించారు. ఈనెల 27వ తేదీ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం, వెబ్ కాస్టింగ్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూంకి తరలించడం, రిసెప్షన్ సెంటర్లు,రూట్‌అధికారులు,పోలీస్ బంధోబస్తు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు,బ్యాలెట్ పేపర్లు, ఎంసిసి, ఎంసిఎంసి, పోస్టల్ బ్యాలెట్లు, వంటి ఏర్పాట్లపై చర్చించారు.ఈనెల 27వ తేదీన పోలింగ్ కు ముందు నిర్వర్తించాల్సిన విధి విధానాలను, 27వతేదీ పోలింగ్ ప్రారంభం నుంచి చివరివరకు ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణం ఎన్నిక జరిగేందుకు కృషిచేయాలన్నారు. ఆరు జిల్లాల పరిధిలో జరిగే ఈ పట్టభద్రుల ఎన్నికల్లో మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో 87 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి నిర్ధేశించిన ప్రాంతంలో ఈనెల 26వ తేదీ ఉదయం నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందన్నారు.గుంటూరు,కృష్ణాజిల్లా పట్టభద్రులకు సంబంధించి నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ చేపట్టాలన్నారు.పివో, ఏపివోలకు - తరువాయి 2లో..



## ఇల్లు కట్టుకోవాలనే ప్రతి ఒక్కరి లక్ష్యాన్ని నెరవేర్చాలి

**- గృహ నిర్మాణ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గృహ నిర్మాణ శాఖ అధికారులతో పీఎంఏవై-ఎన్టీఆర్ కాలనీ గృహ నిర్మాణాలపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ గృహ నిర్మాణాల లక్ష్య సాధనలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు.గృహనిర్మాణాల పురోగతి తక్కువగా ఉన్నదని, జాప్యానికికారణాలనుసమీక్షించుకొని నిర్మాణాల వేగాన్ని పెంచాలన్నారు. జిల్లాలో జనవరి ఒకటి నుండి మార్చి 31 నాటికి 4,329 గృహములు పూర్తి చేయవలసి ఉండగా ఇప్పటివరకు 304 గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.మార్చి31కి ఇంకా 3,965 గృహ నిర్మాణాలను పూర్తి చేయవలసి ఉన్నదన్నారు. స్టేజ్ కన్వర్షన్ వీక్లీ ప్రగతి 1,232 కాగా ఈ నెల తొమ్మిదో తేదీ నుండి 121 వచ్చినవి, పిఎంఏ వైఅర్బన్ బిఎల్‌సి కింద జిల్లాలో 70,119 గృహములు మంజూరు కాగా ఇప్పటివరకు 30,977 గృహములు పూర్తయినవని(44శాతం),బిఎల్ నుండి పూర్తయి నవి 41,110(59శాతం),వీటిలో స్వంత స్థలాలు కలిగిన వారు 22,757 గృహములు గాను 20,681పూర్తి అయినవని, ఇంకా మొదలు పెట్టవలసినవి 796 ఉన్నాయన్నారు.1,303పురోగతిలో ఉన్నవని, జిల్లాలో 605 లేఅవుట్‌లో 47,362 గృహం గృహలు మంజూరు కాగా 10,296 గృహములు పూర్తి అయినవన్నారు. - తరువాయి 2లో..

### పంట కాల్వగట్లు ఆక్రమిస్తే

# చర్యలు తప్పవు

**- ప్రజా ఆరోగ్యమే నా లక్ష్యం : ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు**



**ఉండి,మేజర్‌న్యూస్ :** పంటా కాల్వ గట్టులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని,చేపల చెరువులను తవ్వుకున్న వారు పంట కాలువకి పది మీటర్లు వదిలి తవ్వుకోవాలని, లేనిపక్షంలో చెరువుకున్న పర్మిషన్ శాశ్వతంగా రద్దు చేస్తామని ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురాం కృష్ణంరాజు తెలిపారు. ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో వంట కాల్వని ఆక్రమించి తవ్వుతున్న చెరువును శుక్రవారం ఆయన జనసేన ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల చెరువుల తవ్వుకున్న వాళ్ళు పంట కాలువకి 10 మీటర్లు వదిలి తవ్వాలని లేని పక్షంలో చెరువు పర్మిషన్ శాశ్వతంగా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతు అభివృద్ధితోపాటు ప్రజా - తరువాయి 2లో..

## గిరిజన ఎమ్మెల్యే కాబట్టే తప్పుడు ప్రచారం..

**- తక్షణమే క్షమాపణ చెప్పాలని గిరిజన సంఘాల డిమాండ్**
**- జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** చిర్రిబాలరాజు గిరిజన ఎమ్మెల్యే కాబట్టి తప్పుడు రాతలు రాస్తూ ప్రచారం చేస్తున్నారని గిరిజన సంఘాల నాయకులు మండిపడ్డారు. ఒక ఇంగ్లీష్ దినపత్రికలో స్థానిక శాసనసభ్యులపై రాసిన తప్పుడు కథనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూగిరిజనసంఘాలు నాయకులు, జనసేన ,కూటమి నాయకులు సంయుక్తంగా శుక్రవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో దినపత్రిక యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకుడు చిర్రి రాంపండు మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యే కావడంతో తప్పుడు ప్రసారాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై అనుచితంగా రాసిన కథనాలన్నీ అవాస్తవంఅని అన్నారు. నిరాధార ఆరోపణలు చేస్తూ రాసిన కథనాలపై తక్షణమే క్షమాపణ చెప్పాలని,కాని - తరువాయి 2లో..

# మొగల్తూరు డ్రైన్‌కు మోక్షం





## తవ్వకం పనులు ప్రారంభం

**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** ఎట్టకేలకు అధికారుల స్పందించారు. మొగల్తూరు డ్రెన్ తవ్వకం పనులు ప్రారంభించారు. ఈ మురుగు కాలువ పరిధిలో వందలాది ఎకరాలు ప్రతి ఏటా ముంపునకు గురయ్యేవి. కాలువ ద్వారా మురుగునీరు క్రిందికి వెళ్లేందుకు అవకాశం లేక కాల్వ పొడుగునా గుర్రపు డెక్క నిండిపోవడంతో పాటు కాలవలో మట్టి పూడిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడేవారు. సార్వా నాట్లు వేసిన తర్వాత కొద్దిపాటి వర్షం వచ్చిన వరుచేలు ముంపునకు గురయ్యేవి. మురుగు కాలువ ద్వారా కిందికి వెళ్ళవలసిన నీరు పంట చేలలోకి తిరిగి రావడంతో పూర్తిగా పాడైపోయేవి. ఈ ఇబ్బందులను తట్టుకోలేని రైతులు ఈ సార్వా సీజన్లో క్రాప్ హాలిడే ప్రకటించారు. దాల్వా సీజన్ మొదలైంది నాట్లు వేశారు.

ఈ సీజన్లో కూడా ఇబ్బందులు వస్తే రైతు పరిస్థితి అగమ్య గోచరమవుతుంది. ఎన్నోసార్లు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటం, ఆందోళనలు చేయటం కూడా జరిగింది. ఎట్టకేలకు స్పందించిన అధికారులు గురువారం నుండి తవ్వకం పనులు ప్రారంభించారు.

పనులు ప్రారంభించడంతో పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పనులను పారదర్శకంగా, రైతులకు ఉపయోగపడేలాగా చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## నూర్ భాషా ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా హుస్సేన్ బీబీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నూర్ భాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం పట్టణమునకు చెందిన షేక్ హుస్సేన్ బీబీని నూర్ భాషా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమించడంజరిగింది.ఈ సందర్భంగా ఆమెకు నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా హుస్సేన్ బీబీ మాట్లాడుతూ సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని నా బాధ్యతగా తీసుకుంటానని, నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘ మహిళల సమస్యలను పరిష్కార దిశగా ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ సహాయ సహకారాలతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## పంట కాల్వగట్లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

మొదటిపేజి తరువాయి

ఆరోగ్యం నాకు ముఖ్యమని ఇందులో ఎటువంటి సందేహము లేదని ఏ రైతు అయినా పంట కాలువని ఆక్రమించి చెరువు తగిన చెరువులో నీరు పంట కాలువలో విడిచిపెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని వారి హెచ్చరించారు. ఉండి నియోజకవర్గంలోనే కాదని రాష్ట్రంలో ఎక్కడైనా ఆక్వా రైతులు కలుషితనీరుని పంట కాలువలో విడిచిపెట్టడం దుర్మార్గమని దీనివలన ప్రజల ఆరోగ్యానికి హాని జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ భూములు పంట కాలువలు మురుకు కాలువలు మొదలగు ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు, డి సీ చైర్మన్ తోట ఫణి బాబు వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చి రాజు, పొత్తూరి వెంకటేశ్వరరాజు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ ంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మ వారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి,శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెూమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనంగావించగా, ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై 'టిఎన్ఎస్ఎఫ్' ప్రచారం

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికలపై ఏజెన్సీ ప్రాంతంలో ప్రచారం చేస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాలు మేరకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రంపచోడవరం మండలం బంధపల్లి స్కూల్లో గ్రాడ్యుయేట్లు ఓటరు ఉపాధ్యాయులు, అలాగే ఓటు హక్కు కలిగిన ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రైవేట్ రంగాల్లోని యువత, మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యాపార వ్యవస్థల సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మడకం రామన్న దొర, కొండ్ల విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 'నరసాపురం' జనసేన ఇంచార్జ్‌గా చెనమల్ల చంద్రశేఖర్

మొదటిపేజి తరువాయి

సభ్యులు హరిప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు (చినబాబు) జనసేన పిఏసి సభ్యులు వేగేశ్న సూర్య నారాయణ రాజు (కనక సూరి) టెలి కాన్ఫరెన్స్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తన పై నమ్మకంతో అధిష్టానం నాకు అప్పచెప్పిన ఈ బాధ్యతకు న్యాయం చేస్తానని, పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

2వ విడతశిక్షణాకార్యక్రమాన్ని ఈనెల22వతేదీన నిర్వహించాల న్నారు. మార్చి 3వ తేదీన నిర్వహించే కౌంటింగ్ ఏర్పాటుపై కూడా సమీక్షించారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, డ్వామా పిడి వెంకట సుబ్బారావు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఎల్డిఎం డి.నీలాద్రి, డిసిఓ శ్రీనివాస్, జిల్లా ఖజానా అధికారి టి.కృష్ణ, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్.కృపావరం,జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కట్టుకోవాలనే ప్రతి ఒక్కరి లక్ష్యాన్ని నెరవేర్చాలి

మొదటిపేజి తరువాయి

ఇంకా పూర్తికావలసినవి 22,802 గృహములు ఉన్నవి,14,299 గృహములు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవిని, పిఎం ఏవై అర్బన్‌లో 2.0కిందకొత్తగా గృహము లు కావలసిన 3,581 గృహములకు డిపిఆర్‌లో తయారుచేసి మంజూరు కొరకు పంపడం జరిగినదని, వీటిలో అర్బన్‌లో 525 కాగా, గ్రామాలలో 2,660ప్రతిపాదనలుపంపడం జరిగినదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి వై.హరిహరనాథ్,ఈఇలు బి.వి రమణ, ఎం శ్రీనివాస్, డి.ఇ జి.పిచ్చయ్య,డిఇలు,ఏఇలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఎమ్మెల్యే కాబట్టే తప్పుడు ప్రచారం..

మొదటిపేజి తరువాయి

పక్షంలో గిరిజనులంతా సంఘటితమై ఆ దినపత్రికపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కరాటం సాయి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు పై లేనిపోని ఆరోపణలు చేస్తూ వరుస కథనాలు రాస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగజారినదినపత్రిక నిరాధార ఆరోపణలు తగదని హితవు పలికారు. జిల్లా జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ దినపత్రిక విలేఖరి స్థానిక శాసనసభ్యులు బాలరాజుకు ఫోన్ చేసి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని పక్షంలో ఎమ్మెల్యే పై కథనాలు వెలువరిస్తానని హెచ్చరించారని అన్నారు. ఎమ్మెల్యే బాలరాజు నీతికి నిజాయితీకి కట్టుబడి ప్రజల సంక్షేమంకోసం నియోజకవర్గ అభివృద్ధికోసం నిరంతరంకృషి చేస్తుండడం తో అటువంటి బెదిరింపులకు లొంగకపోవడంతో నిరాధార కథనాలను ప్రసరించినట్లు వెల్లడించారు. దినపత్రికలో వచ్చిన కథనాలపై న్యాయస్థానాల ద్వారా తేల్చుకుంటామని ప్రస్తుతం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ లో పత్రిక యాజమాన్యంపై తప్పుడు ఆరోపణలు కథనాలపైన ఫిర్యాదు చేశామని అన్నారు. రెండు రోజుల్లో ఆరోపణలు రాసిన పత్రిక యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. కానిపక్షంలో గిరిజన సంఘాలు జనసైనికులు ,కూటమి నాయకులు తీసుకోబోయే తదుపరి చర్యలకు బాధ్యులై ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాల శ్రీనివాస్, ఏడు మండలాల కూటమి నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# పేదల మధ్య ప్రేమికుల దినోత్సవం

**– ఆదర్శంగా నిలుస్తున్న ఆర్డీఓ దాసిరాజు**



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**ప్రేమికులదినోత్సవం అనేది యువతీయువకులు జరుపుకునేది మాత్రమే కాదని, సమాజంలో అట్టడుగువర్గాల వారు, పేదలతో కూడా జరుపుకోవచ్చునని ఆర్డీవో దాసి రాజు అన్నారు. శుక్రవారం స్థానికసబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిక్షా వర్కర్స్ సమక్షంలో ఆర్డీవో దాసిరాజు వినూత్నంగా ప్రపంచ ప్రేమికులు దినోత్సవాన్ని నిర్వహించారు. కేకును వృద్ధుల చేత కట్ చేయించి అందరికీ పంచారు. వారందరికీ అల్పాహారంతో పాటు వస్త్రాలు, పండ్లు, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ 2015 నుంచి సమాజంలో పేదలకు తనవంతు సేవలు చేయాలని ఉద్దేశ్యంతో వినూత్న రీతిలో పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గతంలో పాలకొల్లులో పేదలు సమక్షంలో,నర్సాపురంలో లెప్రసి వాసుల సమక్షంలో పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించానని అన్నారు. తాను ఉద్యోగ విధులను నిర్వహిస్తున్న సమయంలో రిక్షా వర్కర్స్ జీవన పరిస్థితుల గురించి ఆలోచించి వారికి ఏదో విధంగా సహాయ పడాలనే అనుకునే వాడిననీ,నేడు ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజేశ్వరి సూచన మేరకు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి రిక్షా వర్కర్స్ సమస్యలను, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నామని అన్నారు.

వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆర్డీవో రాజు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉంటూ తోటి వారిని ప్రేమించాలని అన్నారు. అపుడే సమాజంలో సోదరభావం, ఐక్యమత్యం పెంపొందుతుందన్నారు. స్థోమత కలిగిన వారి తోటి వారికి సహాయ పడాలన్నారు. ఇటువంటి సేవలు చేయడంలో ఉన్న తృప్తి మరెందులోను లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి , ఆర్ఐ లక్ష్మీనారాయణ, ఆదరణ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్, సచివాలయ ఉద్యోగులు మాధురీ, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**: మున్సిపల్ వైస్ చైర్మన్ నాని**



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుక పట్టణంలోని 22వ వార్డ్ కొప్పినీడి వారి సెంటర్లో శుక్రవారం పట్టణ మాల, కాపు నాయకులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ కొప్పినీడి చత్రపతి శివాజీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా, పేదల ముఖ్యమంత్రిగా పేరొందిన సంజీవయ్యను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటిస్వాములు, నరసాపురం నియోజవర్గ మాల న్యాయ పోరాట సమితి అధ్యక్షులు సోడదాసి శ్రీధర్,రాష్ట్ర క్రిస్టియన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎడివి ప్రసాద్,రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఏ ఈ నక్క రామ్మోహన్ రావు,కాపు నాయకులు కొప్పినీడి బాబాజీ,చినిమిల్లి నాని,చినిమిల్లి మమ్ము,కొప్పినీడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ జయంతి వేడుకలకు నియోజకవర్గ మాల నాయకులు తాడిభరత్ కుమార్ కన్వీనర్ గా వ్యవహరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దామోదరం సంజీవయ్య జయంతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ అత్యంత పేదరికం నుండి అత్యున్నత స్థితికి చేరిన దామోదరం సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్ రాంబాబు మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన డాక్టర్ దామోదరం సంజీవయ్య నీతి, నిజాయితీలతో పరిపాలనలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పారని అన్నారు. పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు టి వెంకట దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు ఎస్ పరమేశ, డాక్టర్ పి విజయ కుమార్, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ, ఎస్ సుస్యలత, డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరంలో ఆరుగురు పేకాట రాయుళ్ళ అరెస్టు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని లక్కవరంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర ఆదేశాలపై సి ఐ కృష్ణ బాబు ఆధ్వర్యంలో లక్కవరం ఎస్ ఐ డి.శశాంక్ పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు.

ఈ దాడులలో ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1,04,800లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు.

## పుల్వామా అమరవీరులైన జవాన్లకి ఘన నివాళి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్.యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు అమరవీరులైన జవాన్లకు ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుల్వామ ఉగ్రదాడికి ఆరేళ్లు గడిచాయి. 2019, ఫిబ్రవరి 14న పేలుడు పదార్థాలతో నిండిన కారు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న బస్సుని ఢీకొట్టింది. ఈ దాడిలో 40 మంది సైనికులు అమరులయ్యారు. జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ఈ దాడికి పాల్పడింది. జమ్మూ కాశ్మీర్ జాతీయ రహదారి గుండా, దాదాపుగా 2500 మంది సైనికులతో 78 బస్సులు వెళ్తున్న సమయంలో దాడి జరిగింది. వేగంగా వచ్చిన కారు కాన్వాయ్‌కి సమీపంలోకి వచ్చి, బస్సును ఢీకొట్టింది. అవంతిపోరాలోని గోగిపారా వద్ద ఈ ఘటన జరిగిందన్నారు. అయితే, దాడి జరిగిన 12 రోజులు తర్వాత, అంటే ఫిబ్రవరి 25, 2019లో భారత వైమానిక దళం పాకిస్తాన్ బాలాకోట్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో 300 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారనీ అని విద్యార్థులకు వివరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత మాతకి జై .జై జవాన్ అనే నినాదాలతో హోరెత్తించారు.

## 15 మంది గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగులకు సత్కారం





**ఏలూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షిక సమావేశం ,75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సంఘ సభ్యులు సత్కార సభను శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుల వీరభద్రరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా వై నరసింహారావు విశ్రాంత సూపరింటెండెంట్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎం శేఖర్ బాబు విచ్చేశారు. 75 వసంతాలు పూర్తయిన సభ్యులకు ఆత్మీయ సత్కార వేడుక. వేదిక పై నిర్వహించారు. సన్మాన గ్రహీతలు వై నరసింహారావు, వై వేళాంగిణి, ఎన్ ప్రజారాజ్యం, ఎస్ వి వి సూర్యనారాయణ, ఎంఎ రజాక్ ,ఎస్ శకుంతలమ్మ, వెలగా వీరయ్య, ఆశీర్వాదంతో 75 వసంతాలు పూర్తి చేసుకున్న 15 మందికి సభ్యులకు శాలువాలు కప్పి,పూల దండలువేసి జ్ఞాపకాలు అందజేశారు. వారికి తోటి సంఘ సభ్యులు, ఆత్మీయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో సంఘ ప్రధాన కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్ ఉపాధ్యక్షులు ఎన్ వి రామారావు కోశాధికారి కొఠరు మల్లికార్జునరావు, సభ్యులు దండు వెంకట సుబ్బారాజు, గద్దె సత్యనారాయణ,కె సూర్యచంద్రం, కె వెంకటరావు, మంతెన సుబ్బరాజు, డిప్యూటీ లైబ్రేరియన్ ఎ నారాయణ తదితర విశ్రాంత సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 28 లోగా సర్వీస్,కుటుంబ పెన్షనర్లు వార్షిక ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలోని సర్వీస్ పెన్షనర్లు ,కుటుంబ పెన్షనర్లు 2025 సంవత్సరానికి చెందిన వార్షిక ధ్రువీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) జనవరి1, 2025 నుండి ఈ నెల 28 వరకు జిల్లాలో ఖజానా కార్యాలయం నందు స్వీకరించుట జరుగుతున్నదని జిల్లా ఖజానా ,లెక్కల శాఖాధికారి టి.కృష్ణ తెలిపారు. కనుక పింఛనుదారులు అందరూ వారికీ సమీపంలోని ఖజానా కార్యాలయం, మీ సేవ కేంద్రాలు, బ్యాంకులు, ఇంటర్నెట్ సెంటర్లలో వారి వార్షిక ధ్రువీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) నిర్దేశించిన గడువులోగా సమర్పిం చాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బందులు ఉన్నచో, పింఛనుదారులు సంబంధిత ఖజానా అధికారుల దృష్టికి తీసుకుని రావచ్చునని తెలిపారు.

# చురుకుగా దిగమర్రు పంట కాలువ ప్రక్షాళన పనులు

**– రూ.10 లక్షలు మంజూరు చేసిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మండలంలో దిగమర్రు పంట కాలువ ప్రక్షాళన పనులు చురుకుగా సాగుతున్నాయి. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రూ 10 లక్షలు నిధులు మంజూరు చేయడంతో ఈ పనులకు మోక్షం కలిగింది. దిగమర్రు సాగునీటి సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ పరివేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. పాలకొల్లు పట్టణ పరిధి టాక్సీ స్టాండ్ ప్రాంతం నుంచి సుమారు మూడున్నర కిలోమీటర్లు పొడవునా కాలువ మట్టి, చెత్తాచెదారం, పెద్దపాటి వృక్షాలతో పూడిక పోయింది. దీంతో ఈ కాలువపై ఆధారపడిన సుమారు 5460 ఎకరాలఆయకట్టు భూములకు సాగునీరు అందక, వేలాది మందికి అంతే తాగునీరు కలుషితమైంది. దీంతో ఈ కాలువ వెంబడి ఆధారపడిన ఆయకట్టు రైతులతోపాటు గ్రామస్తులు ప్రక్షాళన పనులు చేపట్టాలని వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో తీవ్ర అవస్థలు అనుభవించారు. ఈ దశలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి రామా నాయుడు ను రైతులు కలిసి సమస్యను వెళ్లబుచ్చుకోగా వెను వెంటనే స్పందించి ప్రక్షాళన పనులు జరిగేలా తమ శాఖ నుంచి 10 లక్షలు నిధులు మంజూరు చేశారు.

దీంతో ఈ పనులు నడుస్తున్నాయి. జరుగుతున్న పనులను పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రాంబద్రం రాజు,ఉపాధ్యక్షుడు దేవళ్ళ శ్రీరామ కోటి మోహన్, దిగుమరు సాగునీటి సంఘం అధ్యక్షుడు మాతా రత్నం రాజు, టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, పరువు సత్యనారాయణ, కడలి నాగేశ్వరరావు, కేతా వీర రాఘవులు,రాపాక ఏలేశ్వరావు, గ్రామ సర్పంచ్ రాపాక కరుణాకర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు,టిడిపి పట్టణ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బోణం చినబాబు, పొట్నూరి శ్రీనివాస్, ధనాన్ని సూర్య ప్రకాష్, బందెల భాస్కరరావు, ఇరిగేషన్ పాలకొల్లు సెక్షన్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పరిశీలించారు.

## నిజాయితీకి,నిరాడంబరత్వానికి మారు పేరు సంజీవయ్య

**– జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి నివాళులు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికి ఆదర్శప్రాయులని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జన్మదినోత్సవం సందర్భంగా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులని ఆమె కొనియాడారు. రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధక శాఖను ఏర్పాటు చేశారన్నారు. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం మన అందరికి గర్వకారణ మన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జెడి వి. జయప్రకాష్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## అమరవీరుల త్యాగం మరువలేనిది



**కలిదిండి,మేజర్ న్యూస్ :** 2019 ఫిబ్రవరి 14 వ తారీకున జరిగిన పుల్వామా దాడి సంఘటనలో 40 మంది వీర జవాన్లు వీర మరణం పొందారు.35 మంది జవాన్లు తీవ్ర గాయాల పాలు అయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభు త్వము ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా ప్రకటించడం జరిగింది. అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం బ్లాక్ డే సందర్భంగా అసురుల బాసిన వీర జవాన్ల ఆత్మ శాంతి చేకూరాలని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సానా. వెంకట రామారావు చైర్మన్ మీనా సరస్వతి ప్రిన్సిపల్ కే.జె పాండురంగారావు అకాడమిక్ డైరెక్టర్ జె.శైలజ, ఉపా ధ్యాయ బృందం,విద్యార్థులు 5 నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు మరొకసారి జోహార్లు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**– గ్రాడ్యుయేట్ ఎన్నికల పార్లమెంటు సమన్వయకర్త అప్పల నాయుడు**




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ఉమ్మడి కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి తమ మొదటి ప్రాధాన్యత ఓటును 1 అనే సంఖ్యకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ఆంధ్ర రాష్ట్రాన్ని బాగు చేసుకునే బాధ్యత ఓటర్లందరూ తీసుకోవాలన్నారు.. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కనుక ఈనెల 27 వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని రెడ్డి అప్పలనాయుడు కోరారు. మీడియా సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరంను గెలిపించండి

**– రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర**




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక తొమ్మిదో వార్డులో, డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, కోకోనట్ మర్చంట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఎస్కెపిటివిఆర్ ఉన్నత పాఠశాలల్లో శు క్రవారం ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ ,ఎమ్మెల్సీ పాలకొల్లు నియోజ కవర్గ పరిశీలకుడు మళ్ల సురేంద్ర, ఆధ్వర్యంలో నాయకులు పట్టభద్రులను కలిసి కరపత్రాలను అందజేశారు.రాష్ట్రంలో చంద్రబాబు ఎనిమిది నెలల పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా మంత్రి రామానాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మనమంతా ఆయనకు అండగా నిలబడేలా ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలిపించు కోవాలని చంద్రమౌళి తెలిపారు. ఈ ప్రచార కార్యక్ర మంలో నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ జానీ,ఉన్న మట్ల కబర్ది, మల్లంపల్లి పకీర్ బాబు, పొట్నూరి శ్రీనివాసరావు,చీర సత్తిబాబు, విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెన్షన్ అందజేత




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి నెల నిరుపేదలకు పెన్షన్ అంది స్తున్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి నెల పెన్షన్ సొమ్మును శు క్రవారం కొవ్వలి ఫౌండేషన్ ప్రెసిడెంట్ నిమ్మకాయల గోపాలరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెల కొంతమంది నిరుపేదలకు పెన్షన్లు, బియ్యం, నిత్యవసరాలు, దీర్ఘకాలికంగా వైద్య సేవలు పొందే వారికి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. రామ్మోహన్ నాయుడు దాతృత్వంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి : జిల్లా ఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిం చారు. జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు,విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.ఆర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ సమస్యలు గురించి ఎస్పీకి తెలియచేశారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# మార్చి 17 నుండి 31 వరకు 10వ తరగతి పరీక్షలు





**- జిల్లాలో 133 కేంద్రాల్లో హాజరు కానున్న 25,179 మంది విద్యార్థులు**
**- ఎక్కడా కాపీయింగ్ జరగకుండా చర్యలు : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్న్యూస్ :**పదో తరగతి పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ ,17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి 793 ,మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకుఇబ్బందికలగకుండాపరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా పత్రికా ముఖంగా తెలియజేయాలనిఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా,ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు.ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 163-బి సిఆర్ పిసి సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు.11రూట్లను ఏర్పాటుచేసిరూట్ఆఫీసర్లను నియమించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డి.ఆర్.ఓ వి. విశ్వేశ్వరరావు, డి.ఈ.ఓ వెంకటలక్ష్మమ్మ, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఉప రవాణా కమీషనరు షేక్కరీమ్,జిల్లా ఖజానాఅధికారి టి.కృష్ణ, డి.ఎం.హెచ్.ఓ డా.ఆర్.మాలిని,ఆర్.టి.సి.డిఎం. బి.వాణి,పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, ఆర్.ఐ.ఓ,పోస్టల్శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్న్యూస్:** పట్టణంలో పారిశుద్ధ్యముములపై ప్రత్యేక దృష్టి సారించి నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. శుక్రవారంపలు వార్డులలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులలో విధులు నిర్వ హించే డ్రైవర్లు ఇతర సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని విధుల్లో నిర్లక్ష్యంతో ఉంటె చర్యలు తప్పదని హెచ్చరించారు. డ్రైవర్ల రోజువారీ పని విధానంపై సమీక్షించారు. పారిశుద్ధ్య విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి అన్నారు.పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించడంతోపాటు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డి ఈ ప్రవీణ్ చంద్ర, ఏ ఈ కిషోర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలి





**- ఎమ్మెల్యే నాయకర్,కొత్తపల్లి, పొత్తూరి**

**నర్సాపురం,మేజర్న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖర్ను గెలిపించాలని కోరుతూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, శుక్రవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సన్ షైన్ స్కూల్, మున్సిపల్ ఆఫీస్, ఆర్.డి.ఒ ఆఫీస్,ఎం.పి.డి.ఒ ఆఫీస్, చిన్నమామిడిపల్లి నిప్పులేటి హైమవతి హైస్కూల్,కోర్టులలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ని కలిసి,కరపత్రాలను పంపిణీ చేశారు.పేరా బత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ అధ్యక్షులు జక్కం బాబ్జి,నరసాపురం పట్టణ జనసేన, టిడిపి అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కంశ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, టిడిపి మండల అధ్యక్షులు వాతాడి ఉమ,వలవల నాని, బందెల రవీంద్ర,జిల్లా మత్స్య సహకార సంఘాలఅధ్యక్షులుమైల వసంతరావు, వాటర్ డిస్ట్రిబ్యూటరి కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు,ఒడుగు ఏసుబాబు, గణేష్ణ శ్రీరామ్,గంటా కృష్ణ, శంకు భాస్కర్ నాయుడు, పాలూరు బాబ్జి, బల్లా వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు సతీష్, అంబటి అరుణ, టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు కొలచన పద్మ,గుడాల సునీత, జనసేన వీర మహిళలు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో సేవలందించాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదరం సంజీవయ్య సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. అత్యున్నత వ్యక్తిత్వం,ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మిక శాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొం దించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. కులం, పేదరికం ఉన్నత చదువులకు అడ్డుకాదని నిరూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. నేటి ప్రజలు దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డ్వామా పిడి డా. కె.సి హెచ్ అప్పారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు బంజర భూములు పంపిణీ చేసిన నాటి సిఎం సంజీవయ్య



**కైకలూరు, మేజర్ న్యూస్,** భారతదేశంలో తొలి మాల ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర దళిత సంఘాల కార్యాలయంలో దామోదర సంజీవయ్య చిత్రపటానికి రాష్ట్ర మాలమహానాడు,అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ శావ నాగ జగన్ బాబు పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి తెలుగు రాష్ట్రాల మాల ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అన్నారు. సంజీవయ్య 104వ జయంతి అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో అర్హులైన వారందరికీ ఆరు లక్షల బంజర భూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. సంజీవయ్య అసెంబ్లీకి రిక్షాలో వెళ్లినటువంటి నిజాయితీ పరుడు నీతిమంతుడని. ఏది ఆశించని వ్యక్తి అని పూరి గుడిసెలో నివసించిన వ్యక్తి అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వారసుడు అనిపించుకున్నటువంటి వ్యక్తి ,మాల జాతిలో పుట్టినటువంటి దామోదర్ సంజీవ జయంతి వేడుక నిర్వహించం అన్నారు. ఈ కార్యక్రమంలో గరికిముక్కు రాజేష్, దాకరపు జోజి బాబు, భూపతి అశోక్ ,పల్లెం రాజు ,దాసరి మణి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకు లిక్సిల్ సేవలు అభినందనీయం





భీమడోలు,మేజర్ న్యూస్: స్థానికంగా సాంకేతిక విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బహుళ జాతి సంస్థ లిక్సిల్ ముందుకు రావడం అభినందనీయమని, దీనికి వేదికగా నిలిచిన, నిరుద్యోగ యువతను చైతన్య పరిచిన స్థానిక గీతాంజలి విద్యాసంస్థల యాజమాన్యం చేసిన కృషి ప్రశంసనీయమని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. రూ.వందల కోట్ల వ్యయంతో అంబర్‌పేట గ్రామంలో జపాన్ దేశానికి చెందిన బహుళ జాతి సంస్థ లిక్సిల్ శానిటరీ వేర్ ఉత్పత్తుల తయారీ సంస్థను ఏర్పాటు చేసింది. విస్తరిస్తున్న సంస్ద అవసరాల రీత్యా ఖాళీల భర్తీకి గీతాంజలి విద్యాసంస్థలు వేదికగా శుక్రవారం సాంకేతిక విద్య అర్హత కలిగిన నిరుద్యోగ యువతతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించింది.

దీనికి ఐటిఐ, డిప్లమా, ఇంజనీరింగ్ విద్యార్హత గల 300 మంది యువత హాజరయ్యారు. ఎన్నికైన వారికి స్థానికంగా అప్రెంటిస్ ట్రైనింగ్ ఇచ్చి ఆ తరువాత శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులుగా తీసుకుంటామని సంస్ద హామీ ఇచ్చింది. ఇదే కార్యక్రమంలో టిడిపి ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, జనసేన నాయకులు వట్టి పవన్ కుమార్ ప్రసంగించారు. జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉంగుటూరు శాసనసభ్యులు ప్రారంభించారు. లిక్సిల్ సంస్ద తరపున ప్లాంట్ లీడర్ తెగుచితో పాటు ఆపరేషన్స్ డైరెక్టర్ బాల కుమార్, బి.పి.లోకేష్ పాల్గొన్నారు. వీరికి గీతాంజలి విద్యాసంస్థల ప్రతినిధులు ఎం ఉదయ్ కిరణ్ స్కిన్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కృష్ణ ఇతరులు సహకారం అందజేశారు. జాబ్ మేళాకు వేదికగా నిలిచిన గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, బహుళ జాతి సంస్దలు కింది స్థాయి సిబ్బందిని మాత్రమే స్థానికంగా తీసుకొని సాంకేతిక విద్య నిపుణులను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. దీనికి భిన్నంగా లిక్సిల్ సంస్ద స్థానికంగా గల సాంకేతిక విద్య అర్హత తో గల నిరుద్యోగ యువతను ప్రోత్సహించటం ఇతర సంస్థలకు ఆదర్శప్రాయమన్నారు. ఇదేవిధంగా తమ విద్యాసంస్థల వేదికగా లిక్సల్ సంస్ద మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి వారిని ఉద్యోగులుగా కొనసాగించటం మహిళా సాధికారితకు నిదర్శనమన్నారు. రానున్న కాలంలో భీమడోలు ,ద్వారకాతిరుమల మండలాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందనన్నాయన్నారు. ఇప్పటికే పలు బహుళ జాతి సంస్దలు దీనికోసం ఆసక్తి కనపర్చుతున్నట్టు తెలిపారు. చింతలపూడి నియోజకవర్గలో గుర్తించిన గనుల ఆధారంగా పలు సంస్థలు భీమడోలులో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రానున్నట్లు తెలిపారు.

# పంట కాలువల నిర్వహణ ప్రైవేటుకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలి

## – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జల వనరుల శాఖపై సమీక్ష సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంట కాలువల నిర్వహణ ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని జల వనరుల శాఖ అధికారులకు ఆదేశించినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిదీ ప్రైవేటీకరణ దిశలో ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పంట కాలువల నిర్వహణ ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచన చేస్తున్నారని ఇది ఏమాత్రం సమర్ధనీయం కాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భావిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ జల వనరుల శాఖ నిర్వహణలో సమర్థత లేకపోతే సమర్థతను ఎలా పెంచుకోవాలో ఆలోచించాలి కానీ కాలువల నిర్వహణ ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని ఆలోచనను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. భూముల ప్రైవేటీకరణ, రహదారుల ప్రయివేటికరణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ ప్రైవేటీకరణ అన్నింటిని ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలానే ఆలోచన కొత్తది కాదని గతంలోనే ప్రపంచ బ్యాంకు కను సన్నలలో చంద్రబాబు పాలన జరిగిన 1996–2024 కాలంలోనే ఇది ముందుకు వచ్చిందని,అది ఒక విఫల ప్రయోగంగా రుజువు అయిందని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనా విధానాలనే అమలు చేసే మాట అయితే ప్రజలు జగన్మోహన్ రెడ్డి స్థానంలో చంద్రబాబుకు ఓటు వేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు ప్రభుత్వం గమనించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుచున్నదన్నారు.

# అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలను అభివృద్ధి చేసుకోవాలి




పెనుగొండ,మేజర్ న్యూస్: అధ్యాపక విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి అనే అంశంపై సదస్సు మూడో రోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. తమ కళాశాల నుండి ఎంతోమంది నైపుణ్యం కలిగిన విద్యార్థులు తమ జీవితాల్లో స్థిరపడ్డారని అలాగే ఇకముందు రాబోతున్న విద్యార్థులకు ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి భావితరాలకు మంచి బాటలు వేయాలని తెలిపారు. అనంతరం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం జువాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎ.మట్టారెడ్డి “జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్” (ఎన్ ఐ ఆర్ ఎఫ్) అనే అంశంపై అనేక విషయాలు వివరించారు. ఈ సంస్థ భారత విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలో నడుస్తుందని మంచి విద్యాసంస్థలను నాణ్యమైన విద్యను అందించే విద్యాసంస్థలను గుర్తించడంలో ఈ సంస్థ విశేష కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆంగ్ల ఆచార్యులు ఆచార్య కె.శ్రీరామ్ రమేష్ డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని వెళ్లిన విద్యార్థుల స్థితిగతులను పూర్తిగా పరిశీలన చేయాలని వారు తర్వాతి విద్యాభ్యాసము ఉద్యోగ ,వ్యాపార అవకాశాల్లో ఏ స్థాయిలో స్థిరపడ్డారో పూర్తిగా విద్యాసంస్థల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ఎంసీఏ విభాగాధిపతి సదస్సు సమన్వయకర్త డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# కైకలూరులో నేరాల నిరోధనికి సిసి కెమెరాలు ఏర్పాటు



**కైకలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,డిఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్‌లో దొంగతనాలు, ఇతర నేరాలను నిరోధించాలని ముఖ్య ఉద్దేశంతో కైకలూరు టౌన్ సిఐ పి.కృష్ణ ,టౌన్ ఎస్ఐలు డి.వెంకట్ కుమార్ శుక్రవారం నేర నిరోధంలో సిసి.టి.వి ఉపయోగాల గురించి వివరించి అన్ని షాపుల వారికీ అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా కైకలూరు టౌన్ నందు ఒక ప్రాజెక్టు వర్క్‌గా కైకలూరు టౌన్ పోలీస్ వారు టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా కైకలూరు టౌన్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ దగ్గర ప్రేమసాయి ఆటో ఫైనాన్స్ యజమాని శశి శేఖర్ అండ్ రాజు సహకారంతో ఈరోజు 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది. కైకలూరు టౌన్ నందు సీసీ కెమెరాలు ఒక ప్రాజెక్టు వర్క్‌గా చేయాలని ఉద్దేశంతో ఉన్నందున ప్రజలందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి నేర జరగకుండా ఉండేలాగా కృషి చేయాలని తెలిపారు. టౌన్‌లో సీసీ కెమెరా ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలనుకునే వారు టౌన్ పోలీస్ అధికారులను సంప్రదించవచ్చు. సీఐ పి.కృష్ణ 9440796434, ఎస్సై డి.వెంకట్ కుమార్ 9440796433 కైకలూరు టౌన్‌ను సురక్షితంగా, నేరరహితంగా మార్చే లక్ష్యంతో పోలీసు విభాగం చేపట్టిన సీసీ కెమెరా ప్రాజెక్ట్‌కు ప్రేమసాయి ఆటో ఫైనాన్స్ సహకారం అందించిన ఎంతో విలువైనదని అన్నారు.

## ఘనంగాతొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పుట్టినరోజు వేడుక



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడి పట్టణంలో రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్.మారుమూడి థామస్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జయంతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించటం హర్షనీయమని ధన్యవాదములు తెలిపారు. దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా పెదపాడులో మునియ్య, సుంకలమ్మ దంపతులకు ఐదవ సంతానం. కడు పేద కుటుంబంలో జన్మించిన సంజీవయ్య కష్టపడి విద్యనభ్యసించి ప్రాథమిక విద్య, ఉన్నత విద్యను కర్నూలులో అ భ్యసించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంలో సివిల్ సప్లై అధికారిగా పనిచేస్తున్న తరుణంలో 1954న కృష్ణవేణి అనే ఉపాధ్యాయురాలితో వివాహం జరిగింది. రెండు పర్యాయాలు ఏఐసిసి అధ్యక్షునిగా, కేంద్ర రాష్ట్ర మంత్రిగా సేవలందించారు .నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి పరిపాలన కాలంలో శాసనసభ్యునిగా చేశారు. 1962లో ముఖ్యమంత్రి అయ్యారు .కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో అనేక సంస్కరణలు తెచ్చి చట్టాలను రూపొందించి కార్మికులకు ఒక నెల బోనస్ నగదు రూపంలో ఇవ్వాలని చట్టం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఈయన కాలంలో పూర్తి చేసినదే. సంజీవయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిచాలని నిర్ణయించారని థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కల్వకుర్తి నాగేశ్వరరావు, బీసీ నాయకులు లెనిన్ బాబు, బోద నాగభూషణం, బోడా అనీష్, రాజు, సాగర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా రా ష్ట్రాన్ని మారుస్తున్న చంద్రబాబు,పవన్

– ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్,కూటమి నేతలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను ఇండస్ట్రీ హబ్‌గా మార్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 33 వ వార్డు పుంతలో ముసలమ్మ గుడి వద్ద నుండి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటు ఉన్న గ్రాడ్యుయేట్ ఇళ్లకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న పేరా బత్తుల రాజశేఖర్‌కి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత సంవత్సరంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఓట్లు వేసి అత్యధిక శాసనసభ్యులను ఇచ్చారని, అదేవిధంగా మండలిలో కూడా ఎక్కువ ఎమ్మెల్సీలను ఇవ్వడం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ గత సంవత్సరంలో పట్టబద్రులు జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీ గెలిపించుకోవడం వల్లే కూటమి విజయానికి పునాది పడిందని తెలిపారు. అభివృద్ధి కోరుకునే పట్టభద్రులు కుటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ డబల్ ఇంజన్ ప్రభుత్వంలో విశాఖ ఉక్కు ప్రైవేటు కన్నా కాకుండా చేయగలిగేమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను, పాలూరి వెంకటేశ్వరరావు, కోట రాంబాబు, విర్ల సత్యనారాయణ, మైలవరపు రాజేంద్రప్రసాద్, దాట్ల జగన్నాథరాజు, పాటి నాగేశ్వరరావు, పైబోయిన వెంకటరామయ్య, మద్దాల మణికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హెపటైటిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** ట్రాన్స్ జెండర్లు ,హైరిస్క్ గ్రూప్ లకు చెందినవారు హెపటైటిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ సునీత కోరారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హై రిస్క్ గ్రూపులకు చెందిన వారికి ఆరోగ్య పరిరక్షణ కోసం హెపిటైటిస్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి హెపిటైటిస్ బిసి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు మాట్లాడుతూ, నిర్దీత కాల వ్యవధిలో భీమడోలులో గల లింక్ ఎ ఆర్ టి కేంద్రం ద్వారా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం కొనసాగుతుందని,సేవలను వినియోగించుకోవాలని కోరారు. గుర్తింపు పొందిన 36 మంది హై రిస్క్ బాధితులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ విభాగానికి చెందిన అధికారులు హరనాథ్ రావు,శైలజ,భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెందిన కౌన్సిలర్ సింహాద్రి,ల్యాబ్ టెక్నీషియన్ బి.పాపారావు పాల్గొన్నారు.

# వాహన బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వాహన బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం భీమా కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో మోటారు వాహనముల ఇన్సూరెన్స్ కంపెనీల ఉద్యోగులతో,సర్వేయర్స్‌తో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి షేక్ కరీం మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. అదే సమయంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు చనిపోయిన వారి లోటు తీర్చలేకపోయినా, వారి కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా మోటారు వాహనాల భీమా పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల సందేహాలను ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం నివృత్తి చేశారు దానితోపాటు రహదారి భద్రత లో వారిని భాగస్వాములు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు,సర్వేయర్లు ఆర్టీవో కృష్ణారావు,మోటార్ వాహనముల తనిఖీ అధికారులు బి భీమారావు బి శేఖర్ పాల్గొన్నారు

## ఆవుల అక్రమ తరలింపును అడ్డుకున్న బిజెపి,జపసేన నేతలు





**దెందులూరు,మేజర్ న్యూస్:** ఎలాంటి అనుమతులు లేకుండ అక్రమంగా తరలిస్తున్న గోవులతో వెళుతున్న ఏపీ 37 వి 5780 లారీని సోమవరప్పాడు పెట్రోల్ బంకు సమీపంలో భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య వెంకటకృష్ణ, జనసేన నాయకులు కృష్ణ,వి రవి రాజా,బిజెపి నాయకులు మానికొండ రమేష్ లారీ కంటైనర్ అడ్డుకున్నారు. అక్రమంగా గోవులను తరలిస్తున్నారంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు. తదుపరి డిఎస్పికి, గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ఫోన్లో సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి కంటైనర్‌తో పాటు ఆవులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## దామోదరం సంజీవయ్యకు నివాళులు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఐ.టి.డి.ఏ, కె. ఆర్. పురం కార్యాలయం నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.రాములు నాయక్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమం నందు వివిధ అధికారులు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ కాలేజ్ టీచర్లు బ్రహ్మేశ్వరి,ఫణికుమార్ దంపతుల వితరణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యురాలు డి.బ్రహ్మేశ్వరి ,కె.ఎస్. ఫణికుమార్ దంపతుల ఆర్థిక సహకారంతో ప్రతి నెల రూ .1000ను ఉపయోగించుకొనే విధంగా మొత్తం రూ .12వేలను శుక్రవారం రవితేజ హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ రిలీఫ్ సెంటర్‌లో (50మంది విద్యార్థులు–ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల స్థాయి వరకు) నిర్వాహకులు ఏ.రాజు కు అందించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ హుస్సేన్,కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.సుబ్బలక్ష్మి, కార్యవర్గ సభ్యులు డి.బ్రహ్మేశ్వరి,డాక్టర్ అట్లూరి ఉత్తమదుర్గ పాల్గొని మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా రవితేజ చిల్డ్రన్స్ హోమ్ ను ప్రాథమిక స్థాయి నుంచి అభివృద్ధి చేస్తూ సమాజంలో నిరాదరణకు గురైన ఎంతో మంది పిల్లలను చేరదీసి అక్కున చేర్చుకొని వారిని అభివృద్ధి చేస్తున్న రాజు దంపతులను అభినందిస్తూ భవిష్యత్‌లో అసోసియేషన్ ద్వారా మరిన్ని సహకారాలు అందజేస్తామని చెప్పారు.పిల్లలకు విద్యకు,ఆరోగ్యానికి సంబంధించి పలు విషయాలు తెలియజేసారు. డాక్టర్ అట్లూరి ఉత్తమ దుర్గ విద్యార్థులకు తిను బండారాలు అందజేశారు.నిర్వాహకులు రాజుఅసోసియేషన్ గురించి తెలుసుకొని చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# కూటమి అభ్యర్థి రాజశేఖరాన్ని గెలిపించాలి

– గ్రాడ్యుయేట్లకు ఎమ్మెల్యే చంటి విజ్ఞప్తి



**ఏలూరు,మేజర్ న్యూస్:** మంచి చేసే ప్రభుత్వానికే సంపూర్ణ ప్రజా మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి విశ్వసనీయతకే ప్రజలు మరోసారి పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి నుండి పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపును కాంక్షిస్తూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారధ్యంలో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక కోటదిబ్బలోని కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల్లో ప్రచారపర్వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి పట్టభద్రుల ఓటర్లంతా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేయాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచిని వివరించి,పాంప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి నుంచి పోటీచేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు నల్లేరు మీద నడకేనని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేయాలనుకునే మంచిని మరింత విస్తృతం చేసేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమని అన్నారు. పేరాబత్తుల రాజశేఖరాన్ని పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు షేక్ మీరావలీ,కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

